అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 17 జూన్ 2024 పేజీలు : 04

# నాపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివి

**- ఆత్మీయ సమావేశానికి వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు, నాయకులు - కదిరి ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్**



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 16 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు మరువలేనివని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తన విజయానికి సహకరించిన బిజెపి, జనసేన, టిడిపి కార్యకర్తలు, నాయకులకు ఆదివారం పట్టణంలోని మదనపల్లి రోడ్డు సమీపంలో ఉ న్న పివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. అధికారం అంటే చలాయింపు కాదని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రజలకు మంచి చేస్తేనే భవిష్యత్తు ఉంటుందని, గురుతర బాధ్యతతో ముందుకు వెళ్దామన్నారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. కదిరి ప్రాంతంలో మతాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేశారని, వారికి ఈ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజల్లో చంద్రబాబుపై వ్యక్తమైన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్దే కూటమి అజెండా అని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదే నని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి ఉపాధి మార్గాలు లేక వలసలువెళ్తున్నారని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కదిరి ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పుతామన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీటిని నింపుతామన్నారు. ప్రజలకు మంచి చేస్తేనే భవిష్యత్తు ఉ ంటుందని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్లలో కదిరి నియోజకవర్గంతోపాటు కష్ట కాలంలో పార్టీ వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అనంతరం కార్యకర్తలు, నాయకులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. విందులో పాల్గొన్న కార్యకరర్తలకు స్వయానా కందికుంటే వడ్డించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి, యువనాయకులు వంశీకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, జనసేన నాయకులు మంచి శివశంకర్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు అహ్మద్ వలి, కౌన్సిలర్లు ఆల్ఫా ముస్తఫా, ఎంఎన్.ఫయాజ్, కార్యకర్తలు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విందు భోజనంలో పాల్గొన్న కార్యకర్తలు నాయకులు

## అటకెక్కిన అభివృద్ధి కమిటీలు..

# అవస్థల్లో ఆసుపత్రులు..!

**- సమావేశాలు, నిధులు లేక సమకూరని వసతులు**

**- ప్రభుత్వ మార్పిడితోనైనా పీహెచ్‌సీల దశ మారేనా..?**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పడకల దుస్థితి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స పొందుతున్న రోగులు



అధికారులు వచ్చినప్పుడు మాత్రమే పీహెచ్‌సీల్లో కనిపిస్తున్న శుభ్రత

తాడిపత్రి, జూన్ 16, ప్రభాతవార్త

**ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఏర్పాటైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ(హెచ్‌డీఎస్)లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. జిల్లా ఆసుపత్రులకు జడ్పీచైర్మన్లు, పీహెచ్‌సీలకు ఎంపీపీలు చైర్మన్లుగా వ్యవహరించే ఈ ఆసుపత్రి అభివృద్ధి కమిటీల్లో స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. జడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు బాధ్యతలు చేపట్టి మూడేళ్లు కావస్తున్నా ఎక్కడా సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు ఆసుపత్రులకు అరకొర నిధులు వస్తుండటంతో అభివృద్ధి జాడ కనిపించడం లేదు. జిల్లాలో ఉన్న ప్రాథమిక కేంద్రాల్లో చాలా వరకు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి.**

### నిధులు రాక నిస్తేజం వీడక..!

ప్రభుత్వాసుపత్రులకు సరిపడా నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కాక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వైద్యాధికారులు, అభివృద్ధి కమిటీల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా నిర్లిప్తత ఆవహించడంతో అవి చాలా రోజులుగా అటకెక్కాయి. నిధుల కొరతతో సమావేశాలు నిర్వహించినా ఫలితం ఉండదనే భావనతో ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైద్య సిబ్బంది ఆయా మండలాల ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి సమావేశాలు నిర్వహించినట్లు సంతకాలు సేకరించి మమ అనిపిస్తున్నారు. పీహెచ్‌సీలకు ఏటా రెండు పర్యాయాలు కలిపి గరిష్ఠంగా రూ. 1.70 లక్షల వరకు నిధులు మంజూరు అవుతాయి. అభివృద్ధి కమిటీల ఆమోదం మేరకు ఈ నిధులను వసతుల కల్పనకు వినియోగించాల్సి ఉంటుంది. అక్కడక్కడ పీహెచ్‌సీల్లో సమావేశాలు నిర్వహిస్తున్నా చాలా చోట్ల వాటి ఊసేలేకుండా పోయింది.

### వసతులు లేక అవస్థలు..!

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 609 ఆరోగ్య ఉప కేంద్రాలు, 4 నుంచి 6 పడకలు గల 82 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 30 పడకల సీహెచ్‌సీలు 11 వరకు ఉన్నాయి. మండల స్థాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారు. కొన్ని పీహెచ్‌సీల్లో తాగునీటి వసతులు కూడా లేకపోవడం, మరికొన్ని చోట్ల ఫ్యాన్లు, లైట్లు కూడా పనిచేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రుల పరిసరాల్లో అపరిశుభ్రత తాండవిస్తుండటం, ఆవరణమంతా పిచ్చి మొక్కలతో నిండిపోవడం, భవనాలు శిథిలావస్థలకు చేరి ప్రమాదకరంగా పరిణమించడం వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో నిధుల వరదపారి మౌలిక వసతుల కల్పన వేగవంతమువుతుందనే ఆశాభావంతో వైద్యులు, అభివృద్ధి కమిటీలు ఉన్నారు. పీహెచ్‌సీల దశ మారనుందని వైద్య సిబ్బంది కూడా ఆశగా ఎదురు చూస్తున్నారు.

### అధికారులు చొరవ చూపాలి..!

ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు, నిధులు కేటాయింపుకు సహకారించాలని ప్రజాప్రతినిధులను ఒప్పించడం, ప్రభుత్వానికి నివేదికలు పంపి నిధుల మంజూరుకు వారి సహకారం తీసుకోవడం వంటి అంశాల్లో అధికారులు చొరవచూపాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించడంలోనూ అధికారుల పాత్ర ప్రధానమైనదని చెప్పవచ్చు. జాడలేని అభివృద్ధి కమిటీలను గాడినపెట్టాల్సిన గురుతర బాధ్యత అటు ప్రజాప్రతినిధుల్లోనూ, ఇటు వైద్యాధికారుల్లోనూ ఉంది.

## క్యాబినెట్ మంత్రి హోదాలో..

# పయ్యావుల కేశవ్ నేడే జిల్లాకు రాక



అనంతపురం, జూన్ 16 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి సీనియర్‌నేత ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావులకేశవ్ రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నిమితులైన తర్వాత మొదటి సారిగా సోమవారం అనంతపురం జిల్లాకు వస్తున్నారు. ఈనేపథ్యంలో టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున మంత్రి పయ్యావుల కేశవ్‌కు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన గుత్తి సమీపంలోని బాటలో సుంకులమ్మ దేవాలయం వద్దకు మంత్రి చేరుకుంటారు. అక్కడ ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాత గుత్తి, పామిడి, కల్లూరు మీదుగా అనంతపురం నగరంలోని తపోవనం వద్దకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటారు. అక్కడ మంత్రికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత తపోవనం నుంచి బళ్లారి రోడ్ జంక్షన్ మీదుగా మంత్రి పయ్యావుల కేశవ్ ర్యాలీగా ఉరవకొండకు వెళ్తారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా సొంత నియోజకవర్గం ఉరవకొండకు మంత్రి పయ్యావుల కేశవ్ మొదటి సారిగా వస్తున్న నేపథ్యంలో ఉరవకొండ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు అక్కడ సన్నాహాలు చేస్తున్నారు.

# ఉరవకొండలో తీవ్రరూపం దాల్చిన తాగునీటి సమస్య..!

**-నెల రోజులు గడిచిపోతున్నా అనేక కాలనీలకు జరుగని నీటి సరఫరా**

**-పీఏబీఆర్ స్కీమ్ పైప్‌లైన్ పగులుతుండటమే కారణమంటున్న అధికారులు**

**-నూతన ప్రభుత్వంలోనైనా నీటి సరఫరా మెరుగుపడాలంటున్న ప్రజలు**

పూర్తిగా అడుగంటిపోయిన నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ ఎస్ఎస్ ట్యాంకు



ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. పట్టణంలోని అనేక కాలనీలకు దాదాపు నెల రోజులు కావస్తున్నా నీటి సరఫరా జరుగకపోవడంతో ప్రజలు అష్టకాష్టాలు పడుతున్నారు. దాదాపు 6 నెలల కాలంగా ఇదే పరిస్థితులు ఉండగా గతంలో మాదిరిగా రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా ఎప్పుడు జరుగుతుందోనని ప్రజలు నిట్టూరుస్తున్నారు. ఇదేమని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగితే నింబగల్లు సీపీడబ్ల్యూఎస్ సీ ౖమ్‌కు చెందిన మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు పూర్తిగా అడుగంటిపోవడంతో పీఏబీఆర్‌లోని శ్రీరామిరెడ్డి తాగునీటి స్కీమ్‌పై ఆధారపడుతున్నామని అయితే నిత్యం సదరు స్కీమ్‌కు చెందిన పైప్‌లైన్ ఏదో ఒకచోట పగిలిపోతుండటంతో నీటి పంపింగ్ సరిగ్గా జరుగడంలేదని చెప్పుకొస్తున్నారని మండిపడుతున్నారు. ఫైప్‌లైన్లు పగిలిన సమయంలో వెంటనే మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాల్సిన బాధ్యత కల్గిన అధికారుల నిర్లక్ష్యంగా వ్యహరిస్తూ వారం పది రోజులు అవుతున్నా మరమ్మతులు పూర్తి చేయడంలేదని ప్రజలు వాపోతున్నారు. పీఏబీఆర్ నుండి సరఫరా అయ్యే నీటిని ఒక క్రమ పద్ధతిలో పట్టణంలోని అన్ని కాలనీలకు సమానంగా సరఫరా చేయకుండా రాజకీయ ఒత్తిడులతో సరఫరా చేసిన కాలనీలకే ఒకటికి రెండు సార్లు నీటిని సరఫరా చేస్తూ మిగిలిన కాలనీలను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

తుంగభద్ర డ్యాంకు నీరు చేరి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరిగేంతవరకు ఇదే పరిస్థితి ఉంటుందంటున్న అధికారులు ట్యాంకర్లతో తాగునీటి సరఫరాను ఎందుకు ప్రారంభించలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నూతన ప్రభుత్వ పెద్దలైనా ఉరవకొండలో తాగునీటి సమస్యపై దృష్టి సారించి హెచ్ఎల్‌సీకు నీరు విడుదలయ్యే వరకైనా కనీసం వారం రోజులకు ఒకసారైనా అన్ని కాలనీలకు క్రమ పద్ధతిలో నీటి సరఫరా జరిగేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# డిఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ సెంటర్

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళా ్యణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాల యం ప్రజావేదిక వద్ద నేటి ఉదయం నియో జకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లా డుతూ.. ఇప్పటికే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునా యుడు ఆయన చెప్పినప విధంగానే మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేయడం శుభసూచకమని డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న ఉద్యో గార్థుల కోసం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో మంచి నిష్ణాతులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, అం దుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న తంగా రాణించాలంటే అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయులు ముందు ంటారని, ఎక్కడా కూడా ఉపా ధ్యాయులపై ఒత్తిడి, ఇబ్బందులు పెట్టకుండా చంద్రబా బునాయు డు పాలన సాగిస్తారని, ఉపాధ్యా యులు కూడా విద్యార్థులకు మం చి విద్యను అందించి వారి ఉన్న తికి తోడ్పడాలని కోరారు. నియో జకవర్గం అభివృద్ధితో పాటు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కూడా రెండు, మూడేళ్లలో అభివృద్ధి చేసి చూపి స్తామని, బిటిపి కాలువ పనులు కూడా ఆగస్టు మొదటి వారంలో ప్రారంభిస్తా మన్నారు. కళ్యాణ దుర్గం ప్రజలకు మంచి ఆహ్లాద కరమైన వాతావరణం ఉండేఆలా బళ్లారి రోడ్డులో నగర వనం అభివృద్ధి చేస్తామని చెప్పారు.

# ఆత్మారాముడిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్



కలెక్టర్ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అతి పవిత్రమైన పురాతనమైన దేవాల యాన్ని ఆది వారం జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తన కుటుంబ సమేతంగా దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను దేవా దాయ శాఖ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం ఆయన ప్రత్యేక పూజా కార్యక్ర మాలో ్లపాల్గొని స్వామిని దర్శించు కున్నారు. దేవాలయం విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు దేవాదాయ శాఖ అధికారి డిప్యూటీ తహశీల్దారు ప్రకాష్‌రావు, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



స్వామివారి ప్రసాదం అందిస్తున్న దృశ్యం

# ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు



**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, జూన్ 16 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరీ సోదరులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మేరకు ఆదివారం ఎ మ్మెల్యే కార్యాలయం నుంచి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. త్యాగం, సహనం, బక్రీదు పండుగ ఇచ్చే సందేశాలు అన్నారు. దైవ ప్రవక్త, ఇబ్రహీం, మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను ఘనంగా జరుపుకోవాలని భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన బక్రీద్‌పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

02ATP16_02ATP16.qxd 16-06-2024 PM 10:50 Page 1



## విద్యకు మించిన సంపద లేదు

హిందూపురం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త



ప్రతిభా పురస్కారాన్ని అందచేస్తున్న రఘునాథ్‌రెడ్డి, డిఇఒ మీనాక్షి

విద్యకు మించిన సంపద లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి అన్నారు. ఆదివారం హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో భగీరథ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆదినారాయణ, శారద, సప్తగిరి కళాశాల మాజీ సిఇఒ ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైసిపి ఇన్‌చార్జ్ పర్యటన



హెచ్‌డిపి 1. పూజల్లో పాల్గొన్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

హిందూపురం, జూన్ 16 ప్రభాతవార్త

వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక ఆదివారం రాచపల్లి, చలివెందుల గ్రామాల్లో పర్యటించారు. చలివెందులో వైసిపికి చెందిన బోయ ఉమేష్ అస్వస్థతతో మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. తదుపరి పలువురు పార్టీ నాయకుల నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాచపల్లి గ్రామంలో మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మహేంద్రనాథ్‌రెడ్డి కుమారుని నామకరణం శుభకార్యంలో పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, నర్సారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు, కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీబాలాజీ ఆలయంలో ఆదివారం ఆలయ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవారికి వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కళ్యాణోత్సవాన్ని జరిపారు. పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## చిన్నారుల నృత్యప్రదర్శన అమోఘం



మాట్లాడుతున్న ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు

అమరాపురం, జూన్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎస్ఎస్ డ్యాన్స్ స్టూడియో నిర్వాహకుడు సునామీ శివ ఆధ్వర్యంలో వేసవి డ్యాన్స్ శిక్షణపై ద్వితీయ వార్షికోత్సవ మెగా డ్యాన్స్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు, టిడిపి పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు కెఎన్ఎం శివకుమార్‌యాదవ్, మండల టిడిపి కన్వీనర్ గణేష్, టిడిపి అధికారప్రతినిధి మారుతిప్రసాద్, కృష్ణ హార్డ్‌వేర్ యజమాని శర్వాన్ పటేల్, టిడిపి నాయకులు నాగరాజు, దాదాపీర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ చిన్నారుల్లో ఉన్న కళా నైపుణ్యతను వెలికితీయడానికి శిక్షణ ఇచ్చి ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్ఎస్ డ్యాన్స్ స్టూడియో ద్వారా కళానైపుణ్యతపై శిక్షణ ఇవ్వడం పట్ల నిర్వాహకుడు సునామి శివను అభినందించారు. అనంతరం వివిధ నృత్యప్రదర్శనలు నిర్వహించిన చిన్నారులను అభినందించడంతో పాటు వారికి మెమొంటోలను అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ అఖిల్, యాంకర్ అనంతపురం రమేష్, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు పట్ల నాయకులు, కార్యకర్తలు సంబరాలు



విజయోత్సవ దృశ్యం

అమరాపురం, జూన్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపొంది అధికారంలోకి రావడం పట్ల మండలంలోని దేవగానపల్లి, వలస, పేలుబండ గ్రామాల్లో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దేవగానపల్లిలో మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, నాయకులు స్టూడియో హనుమంతు, యశ్వంత్ బంగారప్ప, వలసలో శివరుద్రప్ప, రాధాకష్ణ నిరంజన్, చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచు ఈరన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, వాల్మీకి సాధికారత సభ్యుడు మంజునాథ్, టిడిపి సీనియర్ నాయకులు గురుసిద్ధప్ప, హనుమంతరాయ, సిద్దేశ్వర, మాజీ ఎంపిటిసిలు చంద్రప్ప, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు డిజె కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రెస్ క్లబ్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడతాం..!



ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడుగా హరీష్

మడకశిర టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

సమన్వయంతో జర్నలిస్టుల సమస్యలనుపరిష్కరించు కుంటూ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పాటు పడతామని నూతనంగా ఏర్పడ్డ విలేకరుల సంఘం అధ్యక్షులు హరీష్ పేర్కొన్నారు. గత కమిటీ నిర్ణీత కాల పరిమితి ముగియడంతో ఆదివారం మడకశిర మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మ ఈడియా మిత్రులు సీనియర్ పాత్రికేయుల సమక్షంలో పట్టణంలోని రోడ్లు భవనాల విశ్రాంతి గృహంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా సీనియర్‌పాత్రికేయులు వినోద్‌కుమార్, రామకృష్ణలు (10 టివి) అధ్యక్షులుగా హరీష్(టివి5), జనరల్ కార్యదర్శిగా గోవిందప్ప ( ప్రజాశక్తి), ఉపాధ్యక్షులుగా ఇర్ఫాన్ (హెచ్ఎంటివి), నాగరాజు (ఆంధ్రజ్యోతి) కార్యదర్శిగా మెలోవాయి నాగరాజు (ప్రజాశక్తి), జాయింట్ సెక్రెటరీగా పవన్‌కుమార్, ట్రెజరర్‌గా ఎస్.కృష్ణారెడ్డి (సాక్షి)లను సీనియర్ పాత్రికేయులు శంకర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, శ్రీనివాసులు నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎపిక చేసుకున్నారు. శాంతియుతంగా పోటీ లేకుండా వివాద రహితంగా నూతనంగా కమిటీ ఏర్పాటు కావడంతో సీనియర్ పాత్రికేయులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ఏర్పాటులో మండల పరిధిలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పని చేస్తువస్తున్న పాత్రికేయులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నాయకుని మృతికి నివాళులు

- భౌతిక కాయానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



పూలమాల వేస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

అగళి, జూన్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, మాజీ టిడిపి కన్వీనర్ ముకుందప్ప (71) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందించారని ముకుందప్ప అకాల మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. టిడిపి సీనియర్ నాయకుని మృతికి మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి కూడా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, రామణపల్లి సీనియర్ టిడిపి నాయకులు ఎస్సీ చలపతి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మల్లిక, సర్పంచు నరసింహమూర్తి, జయప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా పంప్ సెట్టుల పంపిణీ



రైతులకు పంపు సెట్టును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ, జూన్ 16 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని ఆది జాంబవ, అంబేద్కర్ నిగమ మండలి యోజనలోని 2019-20, 2020-21 సంవత్సరానికి సంబంధించి 24 మంది ఎస్సీ రైతులకు ఉచితంగా ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ పంపు సెట్టులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని సకాలంలో పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నిగమ మండలి ఫీల్డ్ ఆఫీసర్ హనుమంతయ్య, ఆది జాంబవ నిగమ మండలి ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు శంకరరెడ్డి, టెంకాయల రవి, రాజేష్, రైతు సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గో అక్రమ రవాణా, గో హత్యను అరికట్టండి



వినతిపత్రం అందిస్తున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు

కణేకల్లు, జూన్ 16 ప్రభాతవార్త:

గో అక్రమ రవాణా మరియు గోహత్యా నుండి గోమాతలను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ మరియు గోరక్షణ దళం సభ్యులు కణేకల్లు తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రాయదుర్గం అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, కణేకల్లు అధ్యక్షులు రవిస్వామిలు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా కణేకల్లు పట్టణం మరియు పరిసర గ్రామాల్లో జరిగే గో అక్రమ రవాణా మరియు గోహత్యలు విషయమై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పండుగ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా గోవులను కలిగి ఉండటం, తరలించడంను అడ్డుకోవాలన్నారు. గోవధ మరియు రవాణాను అడ్డుకొని అరెస్టు చేసి, పోలీసులకు అప్పగించే హక్కు, ప్రతి పౌరుడికి చట్టం కల్పించినందున అక్రమ గో రవాణాను, గోవధలను భౌతికంగా విశ్వహిందూ పరిషత్ అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరెడ్డిపల్లి రాజేష్, రవిస్వామి, దత్త తిప్పేస్వామి, సప్తగిరి చిన్న, సిద్దు, రమేష్, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ , గోరక్షక దళం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త

గుత్తి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. బెంగుళూరు నుండి హైదరాబాద్ వెళుతున్న కారును పామిడికి వెళుతున్న బైకు ప్రమాదవశాత్తు బాటసుంకులమ్మ ఆలయం వద్ద ఢీ కొంది. ఈ సంఘటనలో పామిడికి చెందిన రమణారెడ్డి తీవ్రంగా గాయపడడంతో స్థానిక చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనలో అతని కుటుంబసభ్యులు నరసింహారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డిలతో పాటు కారులో ప్రయాణిస్తున్న చైతన్య, చందన, విహాన్య గాయపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి - ఏపిటిఎఫ్ డిమాండ్



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్

కొత్తచెరువు జూన్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రాథమిక విద్య వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించే 117 జోవోను వెంటనే రద్దు పరచి ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఏపిటీఎఫ్ సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏపిటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల యందు జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఏపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతులను కొనసాగించాలి ప్రాథమిక పాఠశాలలో బోధన మాతృభాషలో కొనసాగాలన్నారు.ఆరు నుండి 10వ తరగతి వరకు కొనసాగించాలన్నారు. యాప్‌ల భారాన్ని తగ్గించి ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు.కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు,ప్రధానకార్యదర్శి ఆర్ చంద్ర,గౌరవ అధ్యక్షుడు పివి మాధవ జిల్లా సబ్ కమిటి సభ్యులు లతా రామకృష్ణ.అంజన మూర్తి, బలరాం, రవీందర్‌రెడ్డి,వెంకటనారాయణ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్‌లు గవ్వల రామకృష్ణ,పి శ్రీనివాసులు,ఆడిట్ కమిటి కన్వీనర్ నాగభూషణ, చంద్రశేఖర్‌గౌడ్,గోపాల్ నాయక్,రవికుమార్,హరి ప్రసాద్,ఎల్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లకు దరఖాస్తు చేసుకోండి

- వ్యాపార వర్గాలకు ఆర్టిసి డిఎంఎ.సత్యనారాయణ సూచన




దరఖాస్తు సూచిక

ధర్మవరం రూరల్, జూన్ 16 ప్రభాతవార్త

ధర్మవరం ఆర్టిసి డిపో ఆవరణంలో 10 షాపుల్లో వ్యాపార వర్గాల వారికి ఆర్టిసి వారు టెండర్ల కొరకు దరఖాస్తు కోరడమైనదని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెండర్ల కోసం ఉత్సాహవంతులైన వ్యాపారస్తులు ధర్మవరం ఆర్టిసి డిపోలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల సమయం వరకు టెండర్ల దరఖాస్తు ఫారం 885 రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తు ఫారం పొందవచ్చునని పొందిన దరఖాస్తు ఫారాన్ని పూర్తి వివరాలతో పూరించి 27న 10:30 గంటల నుంచి 2 గంటలలోపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి రవాణా అధికారి కార్యాలయంలో పొందుపరిచిన బాక్స్‌లో దరఖాస్తు ఫారాన్ని వేయాలని అదే రోజునే 3 గంటల నుంచి దరఖాస్తుదారులను పిలవబడునని ఉత్సాహవంతులైన వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధితో ఉపాధ్యాయుడు మృతి

కొత్తచెరువు జూన్ 16 ప్రభాతవార్త



టిచర్ రాజా ఫైల్ ఫోటో

కొత్తచెరువు మండలం లోచర్ల గ్రామానికి చెందిన సీతమ్మగారి శ్రీనివాసులు(రాజా) దీర్ఘకాలికంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.బంధువులు తెలిపిన వివరాలు మేరకు మృతుడు రాజా ఎర్రవల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్టిటీచరుగా పనిచేస్తున్నారు కరోనా సమయంలో ఊపిరితిత్తులు క్యాన్సర్ కి గురి కావడం జరిగింది అప్పటినుండి నేటి వరకు ఓ ప్రైవేటు హస్పటల్‌లో చికిత్స చేయించుకునేవారు అయినా ప్రయోజనం లేకపోవడంతో చివరకు ఆదివారం ఆయన స్వగృహంలె తుది శ్వాస విడిచారు.మృతుడికి భార్య,ఈశ్వరమ్మ గృహిణి కాగా,ఇద్దరు కుమార్తెలు కలరు ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి కోల్పోవడంతో పిల్లలు కన్నీటి పర్యాంతమైయ్యారు.తొటి ఉపాధ్యాయులు రాజా మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, జూన్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం అమరాపురం వైద్యఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జ్యోతి విజయ్‌కుమార్, ఓంకార్‌నాయక్, కంటి వైద్యనిపుణులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 50 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించి అందులో 30 మందిని శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. వైద్యశిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్, రమేష్, పద్మరాజు, అజయ్, జిపి, పాల్గొన్నారు.

## సిసిరోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ

పావగడ, జూన్ 16 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని గంగసాగర్ గ్రామంలో 89.95 లక్షలు బోవి కాలనీలో ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలు అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

## మడకశిర ఎమ్మెల్యేను సన్మానించిన దంపెట్ల శివ



ఎమ్మెల్యే ఎంఎస్.రాజును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జూన్ 16 ప్రభాతవార్త

మడకశిర శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన ఎంఎస్.రాజును జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంపెట్ల శివ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు శాలువ కప్పి, గజమాలతో సత్కరించారు. అంచలంచలుగా ఎదుగుతూ.. మడకశిర శాసనసభ్యులుగా విజయం సాధించిన ఎంఎస్.రాజు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తారని దంపెట్ల శివ పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పెద్దిరాజు, మద్దెల చెరువు మల్లి, తరుణ్ కుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత

- జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్



విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ దృశ్యం

పావగడ, జూన్ 16 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ పేర్కొన్నారు. తాలూకా బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్‌కెబయాలు రంగ మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ 48వ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిమానుల కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని అందరికీ సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నతమైన స్థానానికి చేరుకోవాలని నవ సమాజ నిర్మాణానికి యువత నడుం బిగించాలన్నారు. తమకు ఉన్నంతలోనే జీవితం సాగించాలని అప్పుడే ప్రశాంతమైన జీవితాన్ని గడపగలమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్రబాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్‌కు జన్మదిన శుభ్యాకాంక్షలు తెలుపుతూ జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగాలని కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, టెంకాయలు రవి, రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రామాంజినప్ప, కొత్తపల్లి మంజునాథ్, గంగవరం కాంట్రాక్టర్ నారాయణప్ప, గోవిందు, హాసన్ మూర్తి, గ్యాస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కుంటిమద్దిలో అపూర్వ కలయిక



నాటి గురువులతో పూర్వపు విద్యార్థులు

రామగిరి, జూన్ 16 ప్రభాతవార్త

మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో 1984-85 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు వారి క్షేమ సమాచారాలు తెలుసుకుని విద్యార్థి దశలో గడిపిన క్షణాలను గుర్తుకు చేసుకున్నారు. ఆనాటి గురువులు అశ్వర్థనారాయణ, విద్వాన్‌శర్మను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనాటి గురువుల విద్యా బోధన, క్రమశిక్షణే తమను ఇంతటిస్థాయికి చేరుకునేలా చేశాయని పూర్వపు విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీదేవి, రామగిరి కిష్టప్ప, లక్ష్మినారాయణ, కామేశ్వరరావు, నందగోపాల్, సులోచన, రాజశేఖర్, జయప్ప, రవి మిత్ర బృందం పాఠశాల హెచ్ఎం అనంత పద్మనాభం పాల్గొన్నారు.

## 19న ఆయుర్ ఆధ్వర్యంలో యోగ పోటీలు



యోగ పోటీల కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐ సురేష్‌బాబు, ఆయుర్ ప్రతినిదులు, పిల్లలు

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

ఈనెల 21న 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా 19న శుక్రవారం యోగ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయుర్ (ఆధ్యాత్మిక, యోగ, ధార్మిక, స్వచ్ఛంధ సేవా సంస్థల సమ్మేళనం) సంస్థ తెలిపింది. యోగ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం యుపీఎస్ సీఐ సురేష్‌బాబు ఆయుర్ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయుర్ ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణంలోని లయన్స్ క్లబ్‌లోని యోగ కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు పిల్లలు, పెద్దల విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

పిల్లల్లో జూనియర్స్ (1 నుండి 5వ తరగతి), సీనియర్స్‌లో (6 నుండి 12వ తరగతి), పెద్దల విభాగంలో జూనియర్స్ (20 నుండి 49 సంవత్సరాలు), సీనియర్స్‌లో (50 సంవత్సరాలు పైబడిన వారు) పోటీలు ఉంటాయన్నారు. పిల్లలకు వృక్షాసనం, పాదహస్తాసనం, ఉష్ట్రాసనం, బకాసనం, భుజంగాసనం, ఉత్తనపాదాసనం, పెద్దలకు త్రికోనాసనం, ఉష్ట్రాసనం, ధనురాసనం, వక్రాసనం, అర్ధమత్స్యేంద్రాసనం, సుప్తవజ్రాసనం, సర్వాంగాసనం, పద్మాసనం, పరివృత్త పార్శ్వకోణాసనం, శలభాసనంలో పోటీలు ఉంటాయన్నారు.

20న ఉదయం 6 గంటల నుండి 7 వరకు పోలీస్ గ్రౌండ్ నుండి యోగ నినాదాలతో సైకిల్‌పై యోగ ర్యాలీ జరుగుతుందన్నారు. 21న ఉదయం 6 గంటల నుండి 7.30 వరకు పోలీస్ గ్రౌండ్‌లో సామూహిక యోగ సాధన కార్యక్రమం, సాయంత్రం 5 గంటల నుండి షిరిడి సాయిబాబా ఆలయ కళ్యాణ మండపంలో సత్సంగాల అనంతరం యోగ పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక, బంగారు, వెండి పతకాలు అందిస్తామని వివరించారు.

# నగరవనం పనులు త్వరగా పూర్తి చేయండి

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



నగరవనం పనులను నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

పట్టణం బళ్లారి రోడ్డులో గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన నగర వనం పనులను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు వెంటనే నగరంలో నిలిచిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఉదయం నగరవనంను ఎమ్మెల్యే అమిలినేని తనిఖీ చేశారు. అలాగే అక్కడ కొత్తగా నాటిన మొక్కలకు నీళ్ల పో సిన ఎమ్మెల్యే, మొక్కలకు నిత్యం నీరు అందించి నగరవనం అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు, అటవీ సిబ్బందికి సూచించారు.

# విశ్రాంత అధ్యాపకులు వాదిరాజారావు విద్యాసేవలు చిరస్మరణీయం

- వేలాదిగా విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకులు



వాదిరాజారావుకు నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగవర్గాలు

కళ్యాణదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త

అధ్యాపకులుగా వేలాదిగా ఎందరో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన అధ్యాపకులు వాదిరాజారావు విద్యాసేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సంతాపసభలో కీ॥శే॥వాదిరాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాపసభకు విశ్రాంత ఉపాధ్యాయుడు హనుమంతప్ప అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఉన్నత విద్యా భ్యాసం లో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన వాదిరాజారావు(85) మరణి ంచ^డం దురదృష్టకరమని, అయన చేసిన విద్యాసేవలు శ్లాఘనీయమని అన్నారు. వాదిరాజారావు సహోపాధ్యాయులుగా పనిచేసిన విశ్రాంత అధ్యాపకులు నాగభూషణం, శ్రీరాములు, విశ్రాంత ఉదో య్యగుల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు అంజినప్ప, విశ్రాంత అంగ్లోపన్యాసులు మల్లికార్జున, విశ్రాంత ఉద్యోగులు చెంగలయ్య, నాగభూషణం, హరికృష్ణ, ట్రెజరీ అధికారి కిశోర్‌కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్ పలువురు ప్రసంగిస్తూ వాదిరాజారావుతో ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన తలారి రంగయ్య



కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్న తలారి రంగయ్య

కంబదూరు, జూన్ 16 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఓటమి తట్టుకోలేక జగన్ సీఎం కాలేదని బాధతో కంబదూరు మండలంలో గత కొద్ది రోజుల క్రితం ఇద్దరు కార్యకర్తలు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త తలారి రంగయ్య ఆదివారం నాయ కులతో కలసి జక్కిరెడ్డిపల్లి లోని సన్న ఈరన్న, కంబదూరులోని బడిగి శంకరప్ప మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సాయం చేశారు. వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

# తహశీల్దార్ లేక ప్రజలకు తప్పని ఇబ్బందులు..!

-ఈనెల 7వ తేదీ నుండి మెడికల్ లీవ్‌లో ఉరవకొండ తహశీల్దార్

-ఇంచార్జ్‌ను నియమించకపోవడంతో డిజిటల్ కీ లేక అవస్థలు



-పూర్తిగా ఆగిపోయిన క్యాస్ట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ల జారీ

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

తహశీల్దార్ లేక ఉరవకొండ మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు అనంతరం ఈనెల 7వ తేదీ నుండి మండల తహశీల్దార్ శ్రీనివాసులు మెడికల్ లీవ్‌లోకి వెళ్లారు. ఆయన ఇటీవల బైపాస్ సర్జరీ కూడా చేయించుకున్నట్లు తెలిసింది. ఇదంతా బాగానే ఉన్నా తహశీల్దార్ లీవ్‌లో వెళుతూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ (టైపిస్ట్)తోపాటు ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్‌కు లీవ్ మంజూరు చేయడంతో వారు కూడా తహశీల్దార్‌తోపాటు లీవ్‌లోనే ఉన్నారు. అంతకుముందే తహశీల్దార్ కన్సా లిడేటెడ్ పే కింద పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్‌ను సరిగ్గా పనిచేయడం లేదన్న కారణంచూపి కలెక్టరేట్‌కు సరెండర్ చేయడం మరో విశేషం.

మండలానికి తహశీల్దార్ లేక 10 రోజులు కావస్తున్నా జిల్లా అధికారులు తహశీల్దార్ ఇంచార్జ్ బాధ్యతలను మరెవరికీ అప్పగించకపోవడంతో డిజిటల్ కీ లేక సర్టిఫికేట్ల జారీ పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభమై విద్యార్థులకు ప్రధానమైన క్యాస్ట్ సర్టిఫికేట్‌తోపాటు ప్రజలకు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్ల జారీ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతంలో తహశీల్దార్ ఎవరైనా సెలవులో వెళ్లినపుడు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఎవరికైనా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించేవారు. అయితే ఇప్పుడు మాత్రం జిల్లా అధికారులు ఎవరికీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# వ్యక్తి దారుణ హత్య

డి.హీరేహాళ్, జూన్ 16 ప్రభాతవార్త



హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు

మండల పరిధిలోని మురడి గ్రామంలో అదె గ్రామానికి చెందిన మురిడప్ప (55)అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు, రాయ దుర్గం రూరల్ సీఐ ప్రసాద్ బాబు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డిలు తెలిపిన వివరాల మేరకు మురడి గ్రామానికి చెందిన మురడప్ప గత 10 సంవత్సరాలుగా ఆంజినేయ స్వామి దేవాలయంలో స్వీపర్‌గా పనిచేస్తూ ఆలయం చుట్టు పక్కల ఉన్న బంధువుల ఇళ్లలో తింటూ జీవనం కొనసాగించే వాడన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంకాలం 4గంటల సమయంలో మరిడప్ప చనిపోయాడని సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఎస్‌డిపిఓ మరియు సీఐ, ఎస్సైలతో అక్కడ పరిశీలించడం జరిగిందన్నారు. మురడప్ప ఆంజినేయస్వామి దేవస్థానంలో ఉన్న కాంపౌండ్ వద్ద చివరన చికెన్ తెచ్చుకొని వంట చేసుకుంటూ ఉండగా మురడి గ్రామానికి చెందిన యేసు రాజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో మురడప్ప దగ్గరికి వెళ్లి చికెన్ అడిగితే అతను ఇవ్వలేదనే కారణంతో యేసురాజు మురిడప్పను రాయితో కొట్టగా అతని తలకు తీవ్ర రక్త గాయమై అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మురిడప్ప పినతల్లి పెన్నక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# విజయోత్సవ సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు



సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

డి.హీరేహాళ్, జూన్ 16 ప్రభాతవార్త

డి.హీరేహాళ్ మండల పరిధిలోని హోసగుడ్డం గ్రామంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలను ఆదివారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హనుమంతరెడ్డిని తెలుగు తమ్ముళ్లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి మిటాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమలాపురం ఎంపిటిసి మొండి మల్లికార్జున, సోమలాపురం శంకర్, వన్నూరుస్వామి, రాజు, బసవరాజ్, చంద్ర, అంబన్న, చిక్కనయ్య, వన్నూరుస్వామి, తదితర గ్రామ ప్రజలు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సువార్త రాయబాలురు ద్వారా ప్రత్యేక ప్రార్థనలు

గుమ్మఘట్ట, జూన్ 16 ప్రభాతవార్త



చిన్నారులతో కలిసి ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గోనబావి గ్రామంలో యేసుక్రీస్తు సువార్త రాయ బాలురు పరిచర్యలు, యేసుక్రీస్తు ప్రభువు, లోక మనవాలి కొరకు ఈ లోకమునకు వచ్చి, మనవాలిచేసిన పాపములు కొరకు సిలువలో మరణించి మరి ఆదివారం తిరిగిలేచి నాదని చిన్నారులతో కలి ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సువార్త ప్రకటిస్తూ, ఆ ప్రభువు అందరికి ఆరోగ్యము, సంతోషము, దేవుని దయ, కారుణ అందరి పైన దయ చేయులాగునని సువార్తికులు అనంతపురం పిలిప్పి మరియు బృందం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పక్కన గ్రామంలో, గుడిగానిపల్లి, వేపులకుర్తి, చెలిమేపల్లి, భైరసముద్రం, తట కుల దొడ్డి గ్రామాల్లో యేసుక్రీస్తు సువార్త సందేశమును ప్రకటించారు. ఈ కార్య క్రమంలో పాస్టర్ పి.జాన్‌పాల్, సువార్త నిర్వహకులు పిలిప్పి, సువార్త బృందం ప్రబాకర్, పి.జాన్సన్ అమృతరాజ్, మధు తదితరులు అనేకులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త మృతికి నివాళులు

రాయదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త



మృతుని బౌతికాయానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ

పట్టణంలోని 24వ వార్డులో నివాలసం ఉంటున్న టిడిపి కార్యకర్త వెంకటేష్ శనివారం రాత్రి కర్ణాటకలోని మొలకాల్మూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం మృతుని ఇంటి వద్దకు చేరుకొని వెంకటేష్ బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంఆనికి ప్రగాఢ సానుభూతి తెలివుతూ ధైర్యంగా ఉండాలని, టిడిపి పార్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నియమితులైన తరువాత పయ్యావుల కేశవ్ తొలిసారి నేడు (సోమవారం) జిల్లాకు, తన సొంత నియోజకవర్గం ఉరవకొండకు రానున్నారు. పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం పలుకడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. విజయవాడ నుండి రోడ్డు మార్గాన ఆయన సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా సరిహద్దు ప్రాంతం గుత్తి సమీపంలోని బాట సుంకలమ్మ ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అక్కడి నుండి భారీ ర్యాలీ ప్రారంభమై గుత్తి-పామిడి-కల్లూరు గ్రామాల మీదుగా అనంతపురం నగరంలోని జాతీయ రహదారి తపోవనం వద్దకు మధ్యాన్నం 12 గంటలకు చేరుకుంటారన్నారు. అక్కడి నుండి కూడేరు మీదుగా మధ్యాన్నం 3 గంటలకు పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోని కేకే పెట్రోల్ బంకు వద్దకు చేరుకుంటారని సమాచారం. పట్టణంలో ప్రదర్శన నిర్వహించి ప్రధాన కూడలిలో ప్రజలకు అభివాదం చేసి ప్రసంగించిన అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలను కలిసి ముచ్చటించి తన స్వగ్రామం పెద్దకౌకుంట్లకు చేరుకుంటారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాత్రి అక్కడే ఆయన బస చేస్తారని మంగళవారం కూడా ప్రజలకు ఆయన అందుబాటులో ఉండే అవకాశం ఉందని సమాచారం.

# చెక్‌పోస్టును తనిఖీ చేసిన డిఎస్‌పి



చెక్‌పోస్టులను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టులను ఆదివారం గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి తనిఖీ చేశారు. ముస్లిం జనాభా అధికంగా వున్న నేపథ్యంలో సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని అదేవిధంగా మంత్రి పయ్యావుల కేశవ్ రాకను దృష్టిలో వుంచుకుని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ నబీరసూల్, పశుసంవర్థకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పయ్యావుల రాకకై కార్యకర్తలు సిద్ధం కావాలి



విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ పదవీబాధ్యతలు చేపట్టిన పిమ్మట తొలిసారిగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ఘనస్వాగతం పలికేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం గుత్తిలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రితో పాటు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బాటసుంకులమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు గావిస్తారని తదుపరి పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తారన్నారు. రాజీవ్ సర్కిల్ మీదుగా పామిడికి వెళతారని ఆయా కూడళ్లలో కార్యకర్తలు పెద్దఎత్తున అధికసంఖ్యలో హాజరు కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాభాల బాటలో గుత్తి టౌన్‌బ్యాంకు

- బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్



సమావేశంలో బ్యాంకు చైర్మన్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త

గుత్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు ఖాతాదారులు, పాలకవర్గం, సిబ్బంది సమిష్టి కృషి కారణంగా లాభాల దిశగా పయనిస్తోందని బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్ పేర్కొన్నారు. స్థానిక వసుధ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బ్యాంకు 101వ వార్షిక మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకులో ప్రస్తుతం 231 కోట్ల మేర డిపాజిట్లు వున్నా యన్నారు. వివిధ రూపేణా 58 కోట్ల మేర రుణాలు ఇవ్వడం జరిగింద న్నారు. బ్యాంకు నిల్వ లాభం 2.61 కోట్ల రూపాయలు వుందన్నారు. రుణాలు తీసుకున్న వారు బాధ్యతాయుతంగా సక్రమంగా బకాయిలు చెల్లిస్తే బ్యాంకు పురోభివృద్ధికి దోహదపడినవారవుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బ్యాంకు సిఇఒ మహేశ్వరప్రసాద్, ఉపాధ్యక్షులు రామ్మోహన్, డైరెక్టర్లు నాగరాజు, కృష్ణ, మధుసూదన్‌గుప్తా, వెంకటేష్, జక్కా వీరన్న, నాగరాజు, మహెబూబ్, రంగప్రసాద్, దాదా, వెంకటేష్ పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు హర్షం

- గిట్టుబాటు ధరతోపాటు అన్ని రకాల సబ్సిడిని రైతులకు అందించండి

- రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి జెవి.రమణ



ధర్మవరం రూరల్, జూన్ 16 ప్రభాతవార్త

ల్యాండ్‌టైటిలింగ్ యాక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రద్దు చేసినందుకు ఏపి రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.వి.రమణ హర్షం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ప్రజలకు అనేక రకాలుగా నష్టాలు, ఇబ్బందులు కలిగే విధంగా భూ హక్కుచట్టం అమలు చేసేందుకు గత ప్రభుత్వం ప్రయత్నం చేసిందని, ఆ చట్టం వలన రైతులకు, ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఉంటాయన్న విషయాన్ని మొదటగా ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి గుర్తించి, ఆ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు, నిరసనలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి అనేక రూపాలలో విజ్ఞప్తులు చేయడం జరిగిన ఫలితం లేదని తెలిపారు. కానీ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన విజ్ఞప్తులను, ఆందోళనలను పెడచెవిన పెట్టిందని, అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న నారా చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వలన రైతులు, ప్రజలు ఇబ్బందులు పడతారని గుర్తించి, ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారంలోకి రాగానే చెప్పిన హామీ ప్రకారంగా ఆ చట్టాన్ని రద్దు చేయడంనిజంగా అభిలాష నియమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, రైతుల పక్షాన, ప్రజల పక్షాన నిలిచినందుకు వారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రేమా, ఆప్యాయత అమోఘం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త

మునుపెన్నడు ఏ ఎమ్మెల్యే లేని విధంగా ఆయన మాటలు పద్ధతిగా బాగా ఉన్నాయ్, మనకు మంచి ఎమ్మెల్యే వచ్చారు అంటూ అన్ని శాఖల ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సురేంద్రబాబును కొనియాడుతున్నారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్క రినీ ఆప్యాయంగా, ప్రేమగా మాట్లా డుతూ.. భోజనం చేసి వెళ్లాలని చెబు తున్నారన్నారు.



← ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతు న్న ఎమ్మెల్యే

# అక్రమంగా తరలిస్తున్న రూ.3.10 లక్షలు విలువైన గోవా మద్యం పట్టివేత

-కర్నూల్ జిల్లా డోన్ మండలానికి చెందిన వ్యక్తి అరెస్టు, బొలేరో ట్రక్కు సీజ్

-ట్రక్కులో అరటిపండ్ల బాక్సుల మధ్యలో మద్యం తరలిస్తున్న వైనం

-వివరాలు వెల్లడించిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డీఎస్పీ మంగు శ్రీరామ్



పట్టుబడిన గోవా మద్యంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డీఎస్పీ మంగు శ్రీరామ్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్



దాడుల్లో పట్టుబడిన కర్నూల్ జిల్లా గోవాకు చెందిన బొలేరో ట్రక్కు

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

గోవా నుండి కర్నూల్ జిల్లా డోన్‌ను అక్రమంగా తరలిస్తున్న దాదాపు 10 లక్షల రూపాయలు విలువచేసే గోవా మద్యాన్ని ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టణంలోని స్థానిక సెబ్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమవేశంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డీఎస్పీ మంగు శ్రీరామ్ దాడుల వివరాలను వెల్లడించారు. గోవా మద్యం అక్రమ తరలింపుపై గత కొంత కాలంగా తమకు సమాచారం ఉందని ఈక్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున కూడా మద్యం రవాణా జరుగుతోందని పక్కా సమాచారం రావడంతో విడపనకల్లు నుండి హావళిగికి వెళ్లే రోడ్డు మార్గంలోగల కరకముక్కల క్రాస్‌వద్ద ఉరవకొండ సెబ్ అధికారులు రూట్‌వాచ్ చేశారన్నారు. ఈక్రమంలోనే కర్నాటక వైపు నుంచి వచ్చిన బొలేరో ట్రక్కును ఆపేందుకు ప్రయత్నించగా దాని డ్రైవర్ ట్రక్కును ఆపకుండా ముందుకు వెళ్లగా వెంబడించి సదరు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అరటి పెట్టెల బాక్సుల మధ్య 80 గోవా మద్యం బాక్సుల్లో 2,400 బాటిళ్లను గుర్తించడం జరిగిందన్నారు. అందులో 40 అట్టపెట్టెల్లో మ్యాన్సన్‌హౌస్ 1920 (180ఎంఎల్) బాటిళ్లు, 15 పెట్టెల్లో మ్యాన్సన్‌హౌస్ బ్రాందీ 180 (750ఎంఎల్) బాటిళ్లు, 5 అట్టపెట్టెల్లో ఓషన్ బ్లూ విస్కీ 60 బాటిళ్లు ఉన్నాయన్నారు. దాదాపు 705 లీటర్ల మద్యం విలువ బహిరంగ మార్కెట్‌లో 3.10 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. దీంతో మద్యం తరలిస్తున్న డోన్‌కు చెందిన బొలెరో ట్రక్కు (ఏపీ39 యుఇ 8798)ను, మద్యం బాటిళ్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే మద్యంను అక్రమంగా తరలిస్తున్న కర్నూల్ జిల్లా డోన్ మండలానికి చెందిన క్రిష్ణగౌడ్ అనే వ్యాపారిని అరెస్టు చేశామన్నారు. క్రిష్ణగౌడ్ స్వలాభం కోసం మద్యాన్ని గోవాలో కొనగోలు చేసి డోన్ మండలంలోని చుట్టుప్రక్కన గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తమ విచారణ తేలిందన్నారు. నిందితుడైన కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారన్నారు. దాడుల్లో ఉరవకొండ సెబ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ హేమంత్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త



త్యాగానికి ప్రతీకైన బక్రీదు పండుగను సోమవారం ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మె ల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామి రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేసి ముస్లీంలకు బక్రీద్ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా కుర్బానీ ఇచ్చే ముస్లీం లకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని ప్రతి ఒక్కరూ సోదరభావం కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# గో అక్రమ రవాణా, గో హత్యను అరికట్టండి



పోలీసులకు వినతిపత్రం అందిస్తున్న విశ్వహిందూపరిషత్ సభ్యులు

రాయదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త:

గో అక్రమ రవాణా మరియు గోహత్యా నుండి గోమాతలను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ మరియు గోరక్షణ దళం సభ్యులు ఆదివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు రాయదుర్గం అద్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, సత్యనారాయణలు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పట్టణం మరియు పరిసర గ్రామాల్లో జరిగే గో అక్రమ రవాణా మరియు గోహత్యలు విషయమై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాఖ్య స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేద మరియు పశు సంరక్షణ చట్టం 1977ప్రకారం గోహత్య నిషేధమని ఉన్నప్పటికి కొంతమంది అన్యమతస్తులు హిందువుల మనోభావాలను ఏమాత్రం గౌరవించకుండా బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపైన మరియు జనవాస ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ గోవులను వధించడం, మాంసాన్ని విక్రయించడం నేరమని చట్టం ఉన్నా కూడా పండుగ పేరుతో చట్ట వ్యతిరేకంగా యథేచ్చగా గోవులను అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. అంతే కాకుండా అధికంగా హిందువులు నివసించే ప్రాంతాల్లో కూడా గోవధ చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, ఇలాంటి చట్ట వ్యతిరేక గోహత్యలను మరియు అక్రమ పశువుల రవాణాను పోలీసులు అడ్డుకోవాలని పోలీసులకు విన్నవించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రత్యేక దృష్టి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న గోహత్య, గో అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. నగరంలోకి దారితీసే అన్ని రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. అనధికారికంగా పట్టణాలలో ఉన్న అన్ని వధశాలలను గుర్తించి మూసివేయాలన్నారు. పండుగ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా గోవులను కలిగి ఉండటం, తరలించడంను అడ్డుకోవాలన్నారు. గోవధ మరియు రవాణాను అడ్డుకొని అరెస్టు చేసి, పోలీసులకు అప్పగించే హక్కు, ప్రతి పౌరుడికి చట్టం కల్పించినందున అక్రమ గో రవాణాను, గోవధలను భౌతికంగా విశ్వహిందూ పరిషత్ అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగదళ్, గోరక్షక దళం సభ్యులు పాల్గొన్నారు.

04ATP16_04ATP16.qxd 16-06-2024 PM 10:49 Page 1



# మున్సిపల్ అధికారులు మా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపొమ్మంటున్నారు

## - మీరే రక్షించాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటికి బాధితుల మొర
## - అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త

మున్సిపల్ అధికారులు మా ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు ఇచ్చారని, మీరే కాపాడాలంటూ ఎమ్మెల్యే దగ్గుపాటితో బాధజతులు మొరపెట్టుకున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో బాధి తులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. నడిమి వంక పరిసర ప్రాంతాల్లో ఉన్న 39, 40, 41, 42, 47, 49 డివిజన్లకు చెందిన పలువురికి ఇల్లు ఖాళీ చేయాలంటూ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చ ఏశారు. మీరు అనధజకారికంగా ఇల్లు నిర్మించుకున్నారని, నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో తీవ్ర ఆవేదనతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను వారికి కలిసి తమ సమస్యను మొదలుపెట్టుకున్నారు. 50 ఏళ్ల క్రితం తమకు ఇక్కడ ఇంటి పట్టాలు ఇచ్చారని, ఇక్కడ అన్ని వసతులు కల్పిస్తామని గతంలో టిడిపి ప్రభుత్వం కూడా హామీ ఇచ్చిందని వారు దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లారు. వారి సమ స్య మొత్తం విన్న దగ్గుపాటి వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే ్య విధంగా చూస్తానని హా మీ ఇచ్చారు. ఇందులో ఏవి పట్టాలు, ఏవి ఆక్రమణలన్నది పరిశీలించాలని మున్సిపల్ అధికారులకు దగ్గుపాటి సూచించారు. పేదవా రికి అన్యాయం జరగకుండా సత్వ రమే పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న బాధితులు

# దివ్యాంగ యువకుడికి ఎమ్మెల్యే దగ్గుపాటి భరోసా

## - పోలియో వ్యాధితో రెండు కాళ్లు కోల్పోయిన పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వాసుదేవ శాస్త్రి
## - ఉద్యోగం, పింఛన్ కావాలని దగ్గుపాటికి విజ్ఞప్తి - వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త

నిస్సహాయ స్థితిలో ఉన్న పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన యువకుడికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అండగా నిలబడ్డారు. అనంతపురం నగరంలోని పేద బ్రాహ్మణ కుటుంఆనికి చెందిన వాసుదేవశాస్త్రి చిన్నతనంలోనే పోలీయో కారణంగా రెండు కాళ్లు కోల్పోయాడు. చిన్నప్పుడే తండ్రి మరణించడంతో తల్లి సహకారంతో ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ వరకు చదివాడు. ప్రస్తుతం ఆ యువకుడు ఉద్యోగం కోసం అన్వేశిస్తున్నాడు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిశారు. తనకు ఉద్యోగంతోపాటు పెన్షన్ సౌకర్యం అలాగే ఒక దివ్యాంగుల మోటారు సైకిల్‌కావాలని అభ్యర్థించారు. సదరు వాసుదేవశాస్త్రిని దగ్గుపాటి ఆప్యాయంగా పలకరిస్తూ.. కచ్చితంగా నీకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పెన్షన్ సౌకర్యం, ద్విచక్ర వాహనం వెంటనే వచ్చేలా చూస్తామన్నారు. అలాగే ఉద్యోగం విష యంలో కూడా తనవంతు ప్ర యత్నం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆ యువకుడు సంతోషం వ్యక్తం చేస్తూ దగ్గుపాటికి ధన్యవా దాలు తెలిపారు.



దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# ఎమ్మెల్యే ఎంఎస్.రాజును కలిసిన అలంకరాయునిపేట గ్రామస్తులు



ఎంఎస్.రాజుకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం



సొంత ఊరు ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎస్.రాజు

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలంకరాయునిపేట గ్రామానికి చెందిన ఎంఎస్.రాజు తెలుగుదేశం పార్టీలో చేరి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో మడ`కశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన ఆయనను సొంత గ్రామస్తులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ గ్రామస్తులకి, నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినం దుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు జయపాల్‌రెడ్డి, ఓబిరెడ్డి, నాగిరెడ్డి, రమ శివారెడ్డి, అంజ న్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీరాములు, శివారెడ్డి, నడిపి ఓబులప్ప, ఆదెన్న, నారా యణస్వామి, చిన్న ఓబులే సు, సంజప్పగారి శ్రీనివాసులు, బాలగారి ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

జిల్లాలో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇంటర్ మిని స్టీరియల్ సెంట్రల్ టీం ఐఎంసిటి పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 18వతేదీ నుండి 21వతేదీ వరకు ఇంటర్ మిని స్టీరియల్ సెంట్రల్ టీం పర్యటించనుందన్నారు. 2023-24 రబీ సీజన్‌లో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చనున్నారని ఇందు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అలాగే రాష్ట్రస్థాయి సమా వేశం కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందని కాబట్టి దీనికి సంబం ధించిన అన్ని రకాల నోట్స్ సిద్ధం చేయాలని, పంట నష్టపోయిన ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగు తుందని కాబట్టి వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృ ష్ణారెడ్డి, డిపిఎం ఆనంద్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, పబ్లిక్ హెల్త్ సతీష్‌రెడ్డి, తహశీల్దార్ శివరామిరెడ్డి, ఏడిఏలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

# జీవో నెంబర్ 117ను తక్షణమే రద్దు చేయాలి - ఏపిటిఎఫ్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 16 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గ్రామీణ విద్యా రంగం పట్ల విఘాతం కలిగిస్తూ విద్యా ర ంగాన్ని విచ్ఛిన్నం చేసిన జీవో నెంబర్ 117ను రద్దుకు సంబంధించి నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉరవకొండకు మార్చి 9న వచ్చిన సందర్భంగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమక్షంలో అనంతపురం జిల్లా శాఖ నాయకులు బి.హనుమంతప్ప ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం వహజంచగా నారాలోకేష్ తక్షణమే రద్దు చేస్తామని వచ్చిన హామీ మేరకు రద్దు చయోలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్.సి రాజుద్దీన్, జిల్లా పూర్వ కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి నాగరాజు, డేనియల్ గాయత్రి, బొమ్మయ్య, భాస్కర్ సతీష్, ఉపాధ్యాయ సంపాదకులు నరేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్‌వలి, రాష్ట్ర కౌన్సిలర్లు రమణ, తిప్పేస్వామి, పాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు

# అనంత నగర మేయర్ వసీంకు అరుదైన అవకాశం

## - జూన్ 21న రష్యాలో జరిగే బ్రిక్స్ దేశాల మేయర్ల సదస్సుకు ఆహ్వానం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం నగర మేయర్ మహమ్మద్‌వసీం సలీంకు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 21వతేదీన రష్యాలో జరిగే వివిధ దేశాలకు సంబంధించిన మేయర్ల సదస్సుకు బ్రిక్స్ దేశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు కజాన్ మేయర్ నుండి అనంతపురం మేయర్‌కు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50 మంది మేయర్లు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి కేవలం అనంతపురం నగర మేయర్‌కు మాత్రమే ఈ సదస్సులో పాల్గొనడానికి అక్కడి నుండి ఆహ్వానం అందింది. రానుపోను ప్రయాణంతో పాటు అక్కడ బస చేయడానికి ఇతర అన్ని సౌకర్యాలను రష్యా ప్రభుత్వమే భరించనుంది.

**అనంత నగర మేయర్‌కు అవకాశం ఎందుకంటే..** అనంతపురంకు రష్యాతో వున్నటువంటి చారిత్రాత్మక అనుబంధం వల్లే అనంతపురం నగరాన్ని ఎంపిక చేశారు. 16వ శతాబ్దంలో ప్రథమ రష్యన్ యాత్రికుడు ఆఫానసీ నికితిన్ విజయనగర సామ్రాజ్యంలో భాగమైనటువంటి అనంతపు రంను సందర్శించారు. ఇందులకు సంబంధించిన అంశాలు ఇటీవల కజాన్‌లో జరిగినటువంటి అసోసియేషన్ వ్యవస్థాపక సమావేశంలో అనంతపురం ప్రాధాన్యతను గుర్తు చేశారు. అందుకే భారతదేశం నుండి పింక్ సిటీగా గుర్తింపు పొందిన జైపూర్, క్యాలీకల్, త్రిశూర్, నాగర్‌కోయిల్‌తో పాటు అనంతపురం నగరాన్ని ప్రాతిపదికన తీసు కుని నగర ప్రథమ పౌరుడు అయినటువంటి మేయర్‌కు ఆహ్వానం పంపారు. ఎప్పుడో 16వ శాతాబ్దంలో అనం తపురాన్ని సందర్శించిన రష్యన్ యాత్రికుని రచనలు పరిగణలోకి తీసు కుని అనంతపురం నగరాన్ని ఎంపిక చేయడం గర్వకారణంగా చెప్పవచ్చు. ఇలాంటి అవకాశాల వల్ల చిరకాల సంబంధా లకు, సంస్కృతి సాంప్రదాయాలకు మేలవింపుకు మరింత అవకాశం ఏర్పడనుంది. రష్యాలో జరిగే సమావేశానికి అనంతపురం నుండి మేయర్ వెళుతుండడంతో అంతర్జాతీయ స్థాయిలో అనంతపురం నగరంకు గుర్తింపు లభించినట్లు అయింది. రష్యన్ ప్రభుత్వం అనంతపురం నగరాన్ని గుర్తించా రంటే నగరంలోని ప్రజలు అందరి విజయంగా దీన్ని భావిస్తున్నానని మేయర్ వసీం తెలియచేశారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు తనకు అవకాశం దక్కడం చాలా ఆనందగా వుందని ఆయన తెలియచేశారు.



అనంతపురం నగర మేయర్ వసీం

# విద్యార్థులకు వేసవి యోగ శిక్షణ ముగింపు

అనంతపురం, జూన్ 16 ప్రభాతవార్త బ్యూరో

వివేకానంద యోగ కేంద్ర, యోగాసనా స్పోర్ట్ ్స అసోషియేషన్ సంయుక్తంగా విద్యార్థులకు పలుచోట్ల ఉచితంగా యోగ శిక్షణలో వేసవి శిభిరాలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులందరికీ ఆదివారం పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలైన వారికి ఇంటర్నేషనల్ యోగా డే రోజున సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరుగుతుంది. అలాగే స్టేట్ లెవెల్ యోగాసనా పోటీలకు సన్నద్ధం గావించుటకు ప్రతి ఆది వారం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తిగల వారు 9963028694కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ డా.శ్రీరామ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా ర్థులకు జరిగిన పోటీలను పర్యవేక్షించారు. యోగా అభివృద్ధికి కృషి చేస్తున్న వివేకానంద కేంద్ర సభ్యులను అభినందించారు. వివేకానంద యోగ కేంద్ర, యోగాసనా స్పోర్ట్ ్స అసోషియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి మారుతి ప్రసాద్, వివేకానంద యోగ కేంద్ర వైస్‌ప్రెసిడెంట్ దివాకర్, యోగ టీచర్లు, జడ్జిలు తారక్ రామయ్య, పుల్లయ్య, సుశీల కృష్ణ వేణి, దాదు లూరయ్య, గురు రాజారావు, కృష్ణ, లలిత రెడ్డి, నాగేంద్ర తదితరులు, తల్లిదండ్రులు హాజరై ప్రసంగించారు.



యోగ శిక్షణ కేంద్రంలో పాల్గొన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు



శిక్షణ పొందిన బాలుడు యోగా చేస్తున్న దృశ్యం

# రాష్ట్ర ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రమణనాయక్

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఏపిజిడిఏ కార్యనిర్వహకులు డాక్టర్ రమణ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన ఆదివారం పత్రికాప్రకటన విడుదల చేస్తూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు హామీలు అమలు చేసినందుకు నారా చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎంపికైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జౌళి శాఖ, బిసి సంక్షేమశాఖ సవితలకు, ఐటి శాఖ మంత్రి లోకేష్‌కు రాష్ట్ర ఏపిజి డిఏ తరు పున శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల ఆరోగ్యం మెరుగు పడటానికి మీకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



డాక్టర్ రమణా నాయక్

# జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లికి వందనం పథకం ప్రభుత్వ బడులకే వర్తించాలి

కదిరి, జూన్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏర్పడిన నూతన తెలుగుదేశం ప్రభుత్వం పాఠశాలల్లో తల్లికి వందనం పథకాన్ని ప్రవేశ పెట్టడం ఎంతో సంతోషకరమని, ఈ పథకం కేవలం ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేస్తే బాగుంటుందని 98 ఉపాధ్యాయుల జిల్లా కార్యదర్శి కె.నాగరాజు తెలిపారు. ఆదివారం 98 ఉపాధ్యాయులు విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలకే ఈ పథకం వర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో ఉపాధ్యాయుల నిధులు ఎక్కువగా ఉందని తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ప్రవేశ పెడితే పాఠశాలల బలోపేతంతోపాటు విద్యార్థుల సంఖ్య పెరిగి ఉపాధ్యాయుల ఖాళీలు ఏర్పాడుతాయన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లే విధంగా పత్తి చంద్రశేఖర్‌ను కలిశామన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, సునీల్‌కుమార్, తుమ్మలప్ప, రఘువీరారెడ్డి, శంకర్‌నాయుడు, కుమార్, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పత్తి చంద్రశేఖర్‌కు విన్నవిస్తున్న ఉపాధ్యాయులు

# అనంత ఎంపి అంబికాను కలిసిన దండు శ్రీనివాసులు



పూల బొకేను అందిస్తున్న శింగనమల మండల టిడిపి శ్రేణులు

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ ఎంపి అంబికా లక్ష్మినారాయణను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో తెలుగు యు వత రాష్ట్ర అధికార ప్రతినిధి దం డు శ్రీనివాసులు మర్యాద పూర్వ కంగా కలిసి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా ఎంపి అబికా లక్ష్మినారాయణకు వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లా డుతూ.. తెలుగుదేశం పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడ తామని, వారికి భరోసా కల్పించారు. ఆయన వెంట టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియో జకవర్గం శాసనసభ్యులుగా గెలు పొందిన దగ్గు పాటి ప్రసాద్‌ని ఆదివారం సావిత్రి భాయి పూలే మహిళా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నాయకురాలు మ ర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాడి శోభామణి పలు మహిళ టీచర్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించడంతో హర్షం వ్యక్తం చేశారు.

మాన్, నూర్‌జహాన్, సతీమణి షాహిదా బేగం, తోటి ఉపా ధ్యాయులు అభినందనలు తెలియజేయడంతోపాటు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపి అంబికా లక్ష్మినారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



ఎంపి అంబికా లక్ష్మినారాయణకు పుష్ప గుచ్ఛం అందచేస్తున్న టిడిపి నాయకులు

యల్లనూరు, జూన్ 16 ప్రభాతవార్త

అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణను యల్లనూరు మండల టిడిపి నాయకులు కలి సి పుష్పగుచ్ఛం అందచేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, హనుమంతు, హనుమయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి వాసికి పిహెచ్‌డి పట్టా

కదిరి, జూన్ 16 ప్రభాతవార్త

కదిరి పట్టణానికి చెందిన కె.అబ్దుల్ హబ్‌కు ద్రావిడ్ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పట్టా పొందినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కుప్పంలోని డా.పి. మురళీ కృష్ణరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫెమినిస్ట్ సెన్సిబులిటీస్ ఇన్‌ది పోస్ట్ ఇండిపెండెంట్ ్స, ఇండియన్ ఇంగ్లీష్ ఫిక్షన్ అనే అంశంపై పరిశోధన చేయడం జరిగిం దన్నారు. ఈ పరిశోధనకు గాను పిహెచ్‌డి పట్టా అందజేసినట్లు ఆయన తెలిపారు. అబ్దుల్ హబ్ ప్రస్తుతం బెంగుళూరు నార్త్ యూనివర్సిటీ వంగ్‌సంద్రాలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఇంగ్లీష్ డిపార్ట్‌మె ంట్‌లో విధులు నిర్వహిస్తున్నానన్నారు. పిహెచ్‌డి పట్టా పొందడంపై తల్లిదండ్రులు కె.అబ్దుల్ రెహమాన్, నూర్‌జహాన్, సతీమణి షాహిదా బేగం, తోటి ఉపా ధ్యాయులు అభినందనలు తెలియజేయడంతోపాటు హర్షం వ్యక్తం చేశారు.



డాక్టరేట్ పొందిన అబ్దుల్ హబ్ (ఫైల్‌ఫోటో)

# అలరించిన రామ్ ఆగమన్ నృత్య నాటక ప్రదర్శన



ప్రదర్శన నిర్వహిస్తున్న బాలవికాస్ విద్యార్థులు.

పుట్టపర్తి రూరల్ జూన్ 16 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిలయంలోని మధ్యప్రదేశ్ కు చెందిన సాయి భక్తుల రెండురోజుల పర్తియాత్రలో భాగంగా ఆదివారం రామ్ ఆగమన్ అను పేరుతో గొప్ప నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. ఈ నృత్యనాటికను మధ్యప్రదేశ్‌కు చెందిన బాలవికాస్ విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో రాముని సితా స్వయంవర సన్నివేశం, వనవాస సన్నివేశం, రామరావణ యుద్ధ సన్నివేశాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సాయి భజనగీతాలను ఆలపించి, మంగళ హరతీతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ ప్రదర్శనలో వందలాది మంది మధ్యప్రదేశ్ భక్తులు, సాయి విద్యార్థులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.